भाकृअनुप ICAR

KVKs 1974-2024 कृषि विज्ञान केन्द्र Krishi Vigyan Kendra Serving Farmers

RASS RASHTRIYA SEVA SAMITHI TIRUPATHI Estd., 1981

# మల్బరీ సాగు మరియు పట్టు పురుగుల పెంపకం

## కెవికె ద్వారా విస్తరించిన నూతన సాంకేతికత








## రాస్-కృషి విజ్ఞాన కేంద్రం

వనస్థలి, కరకంబాడి పోస్ట్, రేణిగుంట మండలం - 517520
తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 7981070420
e-mail:rasskvk@gmail.com, website: www.kvkchittoor.org



వృక్ష పద్ధతిలో మల్బరీ సాగు ప్రదర్శనా క్షేత్రాన్ని సందర్శించిన డా|| యస్.కె. చౌదరి, డిడిజి, యన్.ఆర్.యం.,
డా|| ఆర్.ఆర్. బార్మన్, ఎ.డి.జి. విస్తరణ (ఐసిఎఆర్, న్యూ ఢిల్లీ) మరియు
డా|| షేక్ యన్. మీరా, డైరెక్టర్, అటారీ, జోన్ – 10, హైదరాబాదు




పట్టు పరిశ్రమ ఉప ఉత్పత్తులను పరిశీలిస్తున్న పట్టు పరిశ్రమ శాఖ కమీషనర్

సంకలనము :
శ్రీమతి ఎ. పద్మజ, శాస్త్రవేత్త, పట్టు పరిశ్రమ మరియు డా||యస్. శ్రీనివాసులు, సీనియర్ శాస్త్రవేత్త & హెడ్.
డిజైన్ : వి.దేవి, కంప్యూటర్ ప్రోగ్రామర్
కాపీలు : 500
ముద్రణ : 2024

भाकृअनुप ICAR

KVKs 1974-2024 कृषि विज्ञान केन्द्र Krishi Vigyan Kendra Serving Farmers

RASS RASHTRIYA SEVA SAMITHI TIRUPATHI Estd., 1981

# మల్బరీ సాగు మరియు పట్టు పురుగుల పెంపకం

## కెవికె ద్వారా విస్తరించిన నూతన సాంకేతికత




## రాస్–కృషి విజ్ఞాన కేంద్రం


వనస్థలి, కరకంబాడి పోస్ట్, రేణిగుంట మండలం - 517520
తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 7981070420
e-mail:rasskvk@gmail.com, website: www.kvkchittoor.org

మల్బరీ ఆకులతో హెర్బల్ టీ

# MULBERRY FRESH

## Herbal Tea



# మల్బరీ ఫ్రెష్

## హెర్బల్ టీ









పట్టు గూళ్లతో అలంకరణ వస్తువులు



# మల్బరీ సాగు మరియు పట్టు పురుగుల పెంపకం- కెవికె ద్వారా విస్తరించిన నూతన సాంకేతికత

పట్టు పరిశ్రమ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రధానంగా పశ్చిమ మండలాలలో కేంద్రీకృతమై వుండి క్రమేపి జిల్లాలోని అన్ని మండలాలలో వ్యాప్తి చెందుతోంది. ప్రస్తుతం ఈ రెండు జిల్లాలలో 2,348 గ్రామాలలో 46,600 ఎకరాల విస్తీర్ణంలో మల్బరీ సాగు చేస్తున్నారు. ఈ పరిశ్రమ ఎక్కువగా ఉపాధి అవకాశాలతో కూడి గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఉపాధిని కలిపిస్తుంది. తక్కువ పెట్టుబడి, శ్రమ, సమయంలో ఎక్కువ దిగుబడిని పొందవచ్చు. సంప్రదాయ పంటలతో పోలిస్తే పట్టుపరిశ్రమ సన్న చిన్న కారు రైతుల ఇంట సిరులు పండిస్తుంది. కొత్తగా పట్టు పరిశ్రమ చేపట్టే రైతులకు మరియు యువతకు, సాగు చేస్తున్న వారికి రాస్-కృషి విజ్ఞాన కేంద్రము తిరుపతి మరియు చిత్తూరు జిల్లాలోని రైతులకు వివిధ ఆధునిక సాంకేతిక పద్ధతులను శిక్షణా కార్యక్రమాలు, ప్రదర్శనా క్షేత్రాలు, పరిశీలనా క్షేత్రాలు, ప్రయోగాత్మక ప్రదర్శనల ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ పద్ధతులను జిల్లాలోని రైతులు ఆచరించి అధిక దిగుబడులు మరియు ఆదాయాన్ని పొందడం జరిగింది. అంతేకాకుండా విజయవంతమైన శాస్త్ర సాంకేతిక పద్ధతులను జిల్లా వ్యాప్తంగా ఇతర రైతులు కూడా ఆచరించడం జరుగుతోంది.

### 1992 - 2024 వరకు చేపట్టిన కార్యక్రమాలు

| కార్యక్రమాలు | సంఖ్య | లబ్ధిదారులు |
|---|---|---|
| యువతకు వృత్తి నైపుణ్యత శిక్షణ కార్యక్రమాలు | 61 | 489 |
| రైతులు మరియు మహిళా రైతులు శిక్షణ కార్యక్రమాలు | 3496 | 9184 |
| విస్తరణ అధికారులు | 25 | 651 |
| భూసార పరీక్షా పత్రాలు | 427 | 427 |
| మల్బరీ నారు మొక్కల పంపిణీ | 2,56,000 | 250 |
| అధికారుల సందర్శనలు | 15 | 27 |
| కరపత్రాలు | 04 | |
| పత్రిక ప్రచురణలు, టివి షోలు | 152 | |
| అవార్డులు - దత్తత రైతులకు | 04 | |
| అవార్డులు - కెవికె పట్టు శాస్త్రవేత్త | 03 | |
| ఉత్పత్తులు | 02 | |





## గ్రామీణ యువతకు శిక్షణా కార్యక్రమము మరియు క్షేత్ర సందర్శనలు








## వేరుకుళ్ళు రోగమును తట్టుకొనే జి4 మల్బరీ వంగడము

ప్రస్తుతం 99% మంది రైతులు నీటి వసతి గల ప్రదేశాలలో చాకీ మరియు పెద్ద పురుగులకు అనువైన వి1 వంగడమును సాగు చేస్తున్నారు. సిఫారసు చేసిన పద్ధతులను ఆచరించిన ఆకు దిగుబడి 50-60 మెట్రిక్ టన్నులు/ హెక్టారుకు/ సం॥ ఇస్తుంది. కాని ఈ వంగడములో వేరుకుళ్ళు రోగము ఎక్కువగా ఆశించి వ్యాప్తి చెందుట వలన మొక్కలు చనిపోయి, ఆకు దిగుబడి తగ్గుట వలన రైతులు తరచూ ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. అందుకు గాను వేరుకుళ్ళు రోగమును తట్టుకొను జి4 వంగడము పై ప్రదర్శనా క్షేత్రాలు నిర్వహించి అవగాహన కల్పించటం జరిగింది. దిగుబడి పరంగా జి4 వంగడము వి1 వంగడముతో సమానంగా ఆకు దిగుబడి ఇవ్వడమే కాకుండా వేరుకుళ్ళు రోగము ఈ వంగడములో తక్కువగా గమనించటం జరిగింది. జి4 ఆకును పట్టుపురుగులకు మేతగా వేసినపుడు, ఆకులు త్వరగా వడిలిపోవడం గమనించడం జరిగింది. అందువల్ల వి1 వంగడంలో కలిపి పట్టుపురుగులకు మేతగా ఇవ్వడం జరిగింది. తద్వారా పురుగుల పరిమాణం బాగా పెరిగి, పురుగులు ఆరోగ్యవంతముగా ఉన్నాయని రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. మిగతా రైతులు కూడా ఈ జి4 వంగడమును సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.












## మల్బరీలో సమగ్ర పోషక యాజమాన్యం - నాణ్యత మరియు అధిక దిగుబడికి సోపానం

పట్టు రైతులు మల్బరీ సాగులో సిఫారసు మేరకు పశువుల ఎరువులు లేదా సేంద్రియ ఎరువులు వాడకపోవడము, అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడుట వలన, సూక్ష్మధాతువుల లోపాల వలన మల్బరీ ఆకు దిగుబడి తగ్గడంతో పాటు, తక్కువ నాణ్యత కలిగిన ఆకు రావడం తద్వారా తక్కువ గూళ్ళ దిగుబడిని రైతులు పొందుతున్నారు. దీనిని అధిగమించడానికి "సమగ్ర పోషక యాజమాన్యం" పై రైతుల పొలాల్లో ప్రదర్శనా క్షేత్రాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. సిఫారసు చేసిన పశువుల ఎరువు (8-10 టన్నులు) సంవత్సరానికి/ఎకరానికి, రసాయనిక ఎరువులు (28:12:12 కిలోల నత్రజని, భాస్వరము మరియు పొటాషియం), "పోషన్ సెరిబూస్ట్ ప్లస్" (ఒక ఎకరానికి ఒక లీటరు చొప్పున 150-200 లీటర్ల నీటిలో కలిపి 15వ రోజు మరియు 25వ రోజు పిచికారి) వంటి సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడం వలన సుమారు 20% ఆకు దిగుబడి పెరగడం జరిగింది. అందువల్ల 15-20 గుడ్లను అదనంగా పెంచడం తద్వారా పట్టుగుళ్ళు దిగుబడి 20 కిలోలు పెరగడం జరిగింది. సమగ్ర పోషక యాజమాన్యం అచరించిన మల్బరీ తోటలలో ఆకు నాణ్యతను గమనించిన సుమారు 1200 మంది రైతులు ఈ పద్ధతిని అచరిస్తున్నారు.














# సేంద్రియ పద్ధతిలో మల్బరీ సాగు

మల్బరీ బాహువార్షిక మొక్క, మల్బరీ తోట ఒకసారి నాటినట్లయితే 15-20 సంవత్సరాల వరకు ఆకు దిగుబడిని ఇస్తుంది. మల్బరీ ఆకును ప్రతి రెండు నెలల వ్యవధిలో పట్టుపురుగులకు ఆహారంగా వాడడానికి ఎక్కువ ఆకు దిగుబడి రావాలి. అందుకొరకు రైతులు ఎక్కువగా రసాయన ఎరువులను వాడుతున్నారు. ఈ వ్యవసాయము మొదట్లో మంచి దిగుబడులను ఇచ్చినప్పటికి తరువాత మల్బరీ తోటలో ఉపయోగించే రసాయనాల అవశేషాలు (ఎరువులు/ కలుపు సంహారకాలు/ శిలీంద్ర సంహారిణులు) వలన నేల, ఆకు దిగుబడి పై ప్రభావం చూపిస్తుంది. కాబట్టి మల్బరీ తోటలో, రసాయనాలను విచక్షణారహితంగా ఉపయోగించకుండా ఉండేందుకు మల్బరీ సాగులో సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగినది.

- ప్రతి సంవత్సరం ఎకరానికి 10 టన్నుల చొప్పున పశువుల ఎరువు రెండు దఫాలుగా వేయడం.
- వేప పిండి 200 కిలోల చొప్పున నాలుగు దఫాలుగా ప్రతి సంవత్సరం వేయడం.
- పచ్చిరొట్ట ఎరువు (జనుము లేదా జీలుగ మొదలగునవి) ఎకరానికి 15 కిలోల చొప్పున చల్లి పూత దశలో మల్బరీ తోటలో వేసి కలియదున్నటం జరిగింది.





- అజోటోబాక్టర్ లేదా అజోస్పిరిల్లమ్ వంటి నత్రజని జీవన ఎరువును ఎకరానికి సంవత్సరానికి 8 కిలోల చొప్పున 500 కిలోలు బాగా చివికిన పశువుల ఎరువులో కలిపి 5 దఫాలుగా వేయడం జరిగింది. అలాగే ఎకరానికి సంవత్సరానికి 10 కిలోల భాస్వరము కూడా వాడడం జరిగింది
- చీడపీడల నివారణకు వర్మీవాష్ ఒక లీటరు మరియు ఆవుమూత్రం ఒక లీటరు, ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం జరిగింది.
- మల్బరీలో పురుగులు మరియు తెగుళ్ళ నివారణకు అధిక వేగంతో నీటిని పిచికారి చేయడం వలన మల్బరీని ఆశించే తామర పురుగులు (త్రిప్స్) పేనుబంక (అఫిడ్స్), నల్లి వంటి రసం పీల్చు పురుగులను నియంత్రించడం జరిగింది.








- మల్బరీ పంట మొదటి దశలో పురుగుల నివారణకు వేపనూనె 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి వారం రోజుల తరువాత జీవనియంత్రణ పద్ధతి అయిన ట్రైకోగ్రామా కిలోనిస్ కార్డులను వారానికి ఒకటి చొప్పున ఎకారానికి 4 కార్డులను కట్టుట వలన ఆకు చుట్టు పురుగును నియంత్రించి తద్వారా ఆరోగ్యవంతమైన మల్బరీ ఆకులను పొందడం జరిగింది. సేంద్రియ పద్ధతిలో పండించిన మల్బరీ ఆకును పట్టు పురుగులకు మేతగా వేయడం వలన పట్టుగూళ్ళకు అధిక ధర (రూ.580/-) రావడం జరిగింది. తద్వారా 150 గుడ్లుకు 138 కిలోల పట్టుగూళ్ళ దిగుబడి మరియు అధిక ఆదాయం (రూ.80,040/-) రైతులు పొందడం జరిగింది.
- సేంద్రియ పద్ధతిలో మల్బరీ సాగు చేసిన ఆకు నాణ్యంగా వుండి చీడపీడలు తక్కువగా ఆశిస్తాయని ఆకు ఎక్కువ సమయం తాజాగా ఉందని రైతులు తెలిపారు.





## మల్బరీలో ఆకుచుట్టు పురుగు - సమగ్ర నియంత్రణ పద్ధతులు

మల్బరీ తోటలలో జూన్-ఫిబ్రవరి నెలలో ఆశించే పురుగులలో ఆకుచుట్టు పురుగు ప్రధానమైనది. ఈ పురుగు ఆకులు తినటం వలన ఆకు దిగుబడి తగ్గి, పట్టుపురుగుల పెంపకము చేపట్టడానికి ముఖ్యంగా వర్షాకాలము మరియు శీతాకాలములో రైతులు ఇబ్బందులకు గురికావడం గమనిచడం జరిగింది. దీనిని అధిగమించడానికి ఆకు చుట్టు పురుగు సమగ్ర నియంత్రణ పద్ధతులపై రైతుల పొలాల్లో ప్రదర్శనా క్షేత్రాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది.

మల్బరీ తోట కత్తిరించిన 10-15 రోజులకు తోటలో 5 మి.లీల వేపనూనెను 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వారం రోజుల తరువాత ఎకరా మల్బరీ తోటకు ట్రైకోగ్రామా కిలోనిస్ గ్రుడ్ల కార్డులను (మొత్తం నాలుగు కార్డులను వారానికి ఒకటి చొప్పున) మల్బరీ తోటలలో ఏర్పాటుచేయాలి. ఈ గ్రుడ్లు పగిలి వాటి నుండి వచ్చిన పురుగులు ఆకుచుట్టు పురుగు గ్రుడ్లలను తినటం వల్ల ఆకుచుట్టు పురుగు అరికట్టడం జరిగింది. తద్వారా 30-35% ఆకు ఈ పురుగు బారినపడి నష్టపోకుండా ఉండడం జరిగింది. ఈ విధంగా సమగ్ర నియంత్రణ చేపట్టుట వలన రైతులు వారు పొందే పట్టుగూళ్ళ దిగుబడి తగ్గకుండా 78 కిలోల పట్టుగూళ్ళ దిగుబడి, తద్వారా రూ.44,000/- ఆదాయం పొందడం జరిగింది. ఈ సాంకేతికత ఉపయోగాన్ని ప్రక్క రైతులు తెలుసుకొని వారు కూడా చేపట్టుతున్నారు.










మల్బరీలో ఆకు చుట్టు పురుగు ఆశించిన మొక్కల కొమ్మలను కత్తిరించి సబ్బు ద్రావణంలో వేయుట, లేదా నివారణకు ఇంటర్ ప్రడ్ (chlorfenapyr) ను 1.5 మి.లీ లేక రోగర్‌ను 2 మి.లీ/ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసే విధానమును ప్రయోగాత్మక ప్రదర్శనాల ద్వారా తెలియజేయడం జరిగింది. 20 రోజుల సురక్షిత కాలము తరువాత మాత్రమే మల్బరీ ఆకును పురుగులకు మేతగా వినియోగించుట వలన ఆకు కొరకు ఇబ్బంది ఎదుర్కొన కుండా, మంచి దిగుబడులను పొందామని  రైతులు తెలియజేశారు.













## పట్టుపురుగులను పెంచు గది మరియు పరిసరాలలో రోగనిరోధక చర్యలను పాటించుట

పట్టు పంట అయిపోయిన వెంటనే మరియు పంట మొదలు పెట్టడానికి 3-4 రోజుల ముందు తప్పకుండా రోగనిరోధక చర్యలను చేపట్టాలి. బ్లీచింగ్ పౌడర్ ద్రావణంతోగాని లేదా అస్త్ర, సెరిఫిట్ వంటి రసాయనాలను ఉపయోగించి గది మొత్తం అనగా గోడలు, నేల పై కప్పు, పరికరాలు అన్ని బాగా తడిచేలా పిచికారి చేయాలి. కొమ్మ పద్ధతిలో ఒక చదరపు అడుగు గది వైశాల్యాన్ని శుద్ధి పరచాలంటే 160 మి.లీ. లీటర్ల శుద్ధీకరణ ద్రావణం చొప్పున పట్టుపురుగుల గదికి మరియు పరికరాలకు అవసరమవుతుంది. దీనిని ఆధారంగా చేసుకొని పట్టు పురుగుల పెంపక గది వైశాల్యాన్ని బట్టి ఎంత శుద్ధీకరణ ద్రావణం అవసరం అవుతుందో, లెక్కకట్టి దాని ప్రకారం తగిన మోతాదును తయారు చేసుకోవాలి. ఆ విధంగా నిర్దేశించిన సమయంలో తగు మోతాదు ద్రావణమును ఉపయోగించి రోగనిరోధిక ప్రక్రియ చేపట్టడం వలన పురుగులకు ఎటువంటి సూక్ష్మక్రిముల ద్వారా రోగాలు సోకకుండా మంచి పట్టుగూళ్ళ దిగబడిని పొందడం జరిగింది. ఈ విధంగా సరియైన రోగనిరోధిక చర్యలు చేపట్టుట వలన రైతు వారు పొందే పట్టుగూళ్ళ దిగుబడి కంటే అదనంగా 30 కిలోల పట్టుగూళ్ళ దిగుబడి, తద్వారా రూ. 14,700/- అదనంగా ఆదాయం పొందడం జరిగింది. ఈ సాకేతికత దాదాపు 2000 మంది రైతులు ఉపయోగిస్తున్నారు.










రాస్ - కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి
భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూఢిల్లీ
క్షేత్ర ప్రదర్శన : సెరిఫిట్ (200 గ్రా/100 లీటర్లు నీటికి)



## పట్టుపురుగుల పెంపకపు గదిలో పట్టుపురుగులకు కాలానుగుణంగా అనుకూల వాతావరణ పరిస్థితులను కల్పించుట

పట్టుపురుగులు శీతల రక్తజీవులు, కావున వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా శరీర ఉష్ణోగ్రత మారి పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. కాబట్టి పట్టుపురుగులను ఆరోగ్యవంతంగా పెంచడానికి ఆయాదశలలో అవసరమైన వాతావరణ పరిస్థితులు అనగా ఉష్ణోగ్రత, తేమాంశం, స్వచ్ఛమైన గాలి ప్రసరించే లాగా చూసి, మసక వెలుతురును కల్పించిన యెడల పట్టుపురుగులు ఆరోగ్యంగా పెరిగి, నాణ్యమైన అధిక పట్టుగూళ్ళ దిగుబడిని పొందవచ్చు.

వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత, తక్కువ తేమ శాతం ఉండుట వలన ఈ సమస్యను అధిగమించడానికి ఫాగర్ వ్యవస్థను (నీటి తుంపర విధాన్ని) అమర్చుకోవడం వలన పట్టుపురుగుల పెంపకానికి అనుకూల ఉష్ణోగ్రతను కల్పించుట వలన పట్టుపురుగులకు వ్యాధులు సోకకుండా, పురుగులు ఆరోగ్యవంతంగా పెరిగి నాణ్యమైన పట్టుగూళ్ళ దిగుబడిని రైతులు పొందడం జరిగింది.

అదే విధంగా చలి కాలంలో తక్కువ ఉష్ణోగ్రత, ఎక్కువ తేమ శాతం ఉండుట వలన, పట్టుపురుగులకు సున్నపుకట్టు రోగం సోకకుండా ఉండేందుకు, పట్టుపురుగులను పెంచుగదిలో రూమ్ హీటర్లు వాడి ఉష్ణోగ్రతను పెంచి, తేమ శాతాన్ని తగ్గించడం జరిగింది. తద్వారా పట్టు పురుగులకు సున్నపుకట్టు రోగము సోకకుండా పురుగులు ఆరోగ్యవంతంగా పెరిగి, రైతులు వారు పొందే పట్టుగూళ్ళ దిగుబడి కంటే అదనంగా 22 కిలోల దిగుబడి పొందటం జరిగింది. అంతేకాకుండా అదనంగా రూ.11,000/- ఆదాయం పొందడం జరిగింది. ఫాగర్స్ మరియు రూమ్ హీటర్ల వాడకం ఫలితాలను ప్రక్క రైతులు తెలుసుకొని సుమారు 340 మంది రైతులు ఈ సాంకేతిక పద్ధతులను ఆచరిస్తున్నారు.





వేసవిలో పట్టు పురుగుల పెంపకంలో ఫాగర్స్ వినియోగం






శీతాకాలంలో పట్టు పురుగుల పెంపకంలో హీటర్ల వినియోగం



## ఊజీ ఈగ - సమగ్ర నియంత్రణ పద్ధతులు

వర్షా కాలములో పట్టు పురుగుల పెంపకములో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. ఊజీ. ఈ ఈగ పట్టు పురుగులను కుట్టడము, తద్వారా పురుగులు చనిపోయి గూళ్ళు కట్టకపోవడము, 15-20% పట్టుగూళ్ళ దిగుబడి తగ్గుట వలన రైతులు ఆదాయ పరంగా నష్టపోతున్నారు. సాధారణంగా పట్టుపురుగులను పెంచే గదుల కిటికీలకు, తలుపులకు మెష్ లేక నైలాన్ వలలను మాత్రమే రైతులు వాడుతున్నారు. అందువలన ఊజీ ఈగ సమస్యను ఎదుర్కొనడానికి రైతులకు సమగ్ర కీటక నాశిని పద్ధతులను తెలియజేయటం, ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఆయా గ్రామాలలో పట్టు రైతులకు సమగ్ర సస్య రక్షణ పద్ధతులను శిక్షణా కార్యక్రమాలు మరియు ప్రదర్శనా క్షేత్రాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. రైతులందరూ ఒకే సారి పట్టుపురుగులను పెంచాలని, మార్కెట్ నుండి తెచ్చిన గోనె సంచులను, రోగనిరోధక మందులను ఉపయోగించి శుభ్రపరచాలని సూచనలు ఇవ్వడం జరిగింది.

### నివారణ చర్యలు

- పట్టుపురుగులను పెంచే గదులలోకి ఆకు తీసుకొని వెళ్ళేటప్పుడు ఊజీ ఈగలు లోనికి వెళ్ళకుండా ఉండేదుకు స్ప్రింగ్ తలుపులను అమర్చాలి.
- ఊజీ ఈగలు చనిపోవడానికి ఉజీ సెక్స్‌ఫెర్మోన్ ట్రాప్ (ఉజీ ఈగ ఉచ్చు ట్రాప్)ను పట్టు పురుగులు పెంచే గదిలో తీవ్రతను బట్టి 5 లేక 6 ట్రాప్‌లను వినియోగించాలి మరియు రసాయనిక పద్ధతిలో ఆసిఫర్ ద్రావణం లీటరు నీటికి ఒక మూత చొప్పున కలిపిన పసుపు రంగు ద్రావణమును తెల్లని రంగు కలిగిన వెడల్పాటి డబ్బాలలో కిటికీలు, తలుపుల దగ్గర ఉంచాలి.
- నిసొలింక్స్ థైమస్ అను పరాన్న జీవి సంచులను 100 గ్రుడ్లకు రెండు సంచులను పట్టుపురుగులను పెంచే గదులలోకి విడుదలచేయాలి. పంట పూర్తి అయిన తరువాత కొమ్మలను వేరుచేసి, బెడ్‌లోని పెంటికలలో నున్న ప్యూపాలను కాల్చివేయాలి. ఈ పద్ధతులను ఆచరించుట వలన రైతులు పంటలను నష్టపోకుండా 100 గ్రుడ్లకు 26 కిలోలు అదనంగా పొంది మొత్తము 75 కిలోల పట్టుగూళ్ల దిగుబడి రావడం, కిలో పట్టుగూళ్లకి రూ. 70/- అదనంగా రావడంవల్ల రూ. 35250 ఆదాయము ఒక పంటకు రావడము జరిగినది. ప్రస్తుతం జిల్లాలో సుమారు 600 మందికి పైగా రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించి ఊజీ ఈగను అదుపులో వుంచి మంచి పట్టుగూళ్ల దిగిబడి పొందుతున్నారు.








ఊజీ ఈగ ఉచ్చు ట్రాప్



ఆసిఫర్ ద్రావణం వినియోగం



నిసొలింక్స్ థైమస్ (జీవ నియంత్రణ పద్ధతి)



# విస్తరణ కార్యక్రమాలు

























# విజయ గాథలు

**తిరుపతి జిల్లా, రేణిగుంట మండలంలోని, గుత్తివారి పల్లి గ్రామానికి చెందిన కొత్త పట్టు రైతు, శ్రీ జి చెంగల రాయులు తనకున్న 2 ఎకరాల పొలంలో, వి1 మల్బరీ సాగు చేస్తున్నాడు**



చెంగల రాయులు ఇతర పంటల సాగులో నాటడానికి కూలీలు సకాలంలో దొరక్కపోవడం, అధిక కూలీల ధరలు వంటి సమస్య వలన సాగు ఖర్చు పెరిగి ఆశించినంత నికరాదాయం పొందలేకపోయాడు. తన కుటుంబ జీవనాధారం కోసం వ్యవసాయంతో పాటు ఏదైనా అనుబంధ రంగంలో ముందుకు రాణించాలనుకున్న చెంగల రాయులు రాస్-కెవికె, శాస్త్రవేత్తలను సంప్రదించి వారి సలహా ప్రకారం 2022 వ సంవత్సరంలో ఆ కేంద్రంలో వారు రైతులకు అందిస్తున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యాడు, తరువాత పట్టు పరిశ్రమను చేపట్టడం జరిగింది. మొదటి పంటలో 150 గుడ్లను పెంచి 148 కిలోల దిగుబడి పొంది రూ.91,000/- తక్కువ సమయంలో పొందడం వలన కుంటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసారు.

## స్వయం ఉపాధి ద్వారా పట్టు పరిశ్రమంలో సిరులు పొందుతున్న ఝాన్సీ



**తిరుపతి జిల్లా, పిచ్చాటూరు మండలంలోని, పులిగుంట పల్లి గ్రామానికి చెందిన ఎ. ఝాన్సీ డి.యడ్ చదివిన యువతి ఉద్యోగం కొరకు ఎదురుచూడకుండా తనకున్న 2.5 ఎకరాల పొలంలో, కెవికె వారి సూచనలతో వి1 మల్బరీ సాగు చేస్తోంది.**

| | | |
|---|---|---|
| గుడ్లు/ పంటకు | : | 100 |
| గూళ్ళ దిగుబడి | : | 72 కిలోల సగటున |
| ఖర్చు | : | రూ.10,700 సగటున |
| నికర ఆదాయం | : | రూ.52,480 పంటకు |








## అవార్డులు - శాస్త్రవేత్తకు









## అవార్డులు - రైతులకు















పట్టు గూళ్ళతో తయారు చేసిన అలంకరణ వస్తువులను ఆవిష్కరిస్తున్న పత్తిపాటి పుల్లారావు గారు, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు
మరియు శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి గారు, గౌరవ అటవీ శాఖ మంత్రివర్యులు

# రాస్ - కృషి విజ్ఞాన కేంద్రం


వనస్థలి, కరకంబాడి పోస్ట్, రేణిగుంట మండలం - 517520
తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 7981070420
e-mail:rasskvk@gmail.com, website: www.kvkchittoor.org





రాస్–కెవికె వారి ప్రదర్శనశాలను సందర్శించిన
గౌరవ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు